


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 06-12-2023 సంపుటి : 06 సంచిక : 87 పేజీలు : 8 వెల : రూ 3-00



## - బాపట్ల మధ్య తీరం దాటిన

# మిచాంగ్ తూఫాన్

బాపట్ల( విభారె) : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాను మిజ్‌గాం తీరం దాటింది. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల సమీపంలో తుఫాను తీరం దాటిందని భారత వాతావరణ శాఖ తెలిపింది.తుఫాను తీరం దాటిన నేపథ్యంలో గంటకు 90 నుంచి వంద కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. రాగల రెండుగంటల్లో మిగ్‌జాం తుఫాను బలహీనపడుతుందని వాతావరణశాఖ అంచనా వేసింది. అనంతరం ఆరుగంటల్లోగా వాయుగుం డంగా తుఫాను బలహీనపడుతుందని తెలిపింది. తుఫాను తీరం దాటిన నేపథ్యంలో అప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.ఇదిలా ఉండగా.. తుఫాను ప్రభావంతో తమిళనాడు, ఏపీలో డిసెంబర్ 20 నుంచి కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల రోడ్లు నదుల్లా మారాయి. వర్షాలకు చిన్నారి సహా తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. తుఫాను తీరందాటిన సమయంలో రాబోయే 24 గంటల్లో పలుచోట్ల 20 సెంటీమీటర్ల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. భారీ వర్షాలనేపథ్యంలోఏపీలో8వేలమందినిసురక్షిత ప్రాంతాలకు తరలించి నట్లు అధికారులు పేర్కొన్నారు. తిరుపతిలో వర్షాలకు గోడ కూలి నాలుగేళ్ల బాలుడుమృతిచెందగా..తమిళనాడులోఎనిమిదిమంది ప్రాణాలు కోల్పోయారు. ఈదురుగాలులతో కురుస్తున్న వర్షాలకు చెట్లు నేలకూలరగా.. విద్యుత్ స్తంభాలుతెగిపడ్డాయి. ఏపీలో 140కిపైగా రైళ్లు, 40 విమానాలు రద్దయ్యాయి.

# డిసెంబర్ 20 నుంచి కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు



గుంటూరు: రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బృహత్తర కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్షలో గుర్తించిన రోగుల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని, సకాలంలో మందులు అందించడంతో పాటు సిబ్బంది..మందుల కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంబంధిత మంత్రిత్వ శాఖకు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో వైద్య, ఆరోగ్యశాఖపై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా.. రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించే విషయంలో ఎక్కడా తగ్గొద్దని సూచించారు. "ఆరోగ్య శ్రీ వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలి. డిసెంబర్20 నుంచి కొత్త ఆరోగ్య శ్రీ కార్డులు ఇవ్వాలి. ప్రతి ఒక్కరి ఫోన్లో ఆరోగ్య శ్రీ, దిశ యాప్‌లు ఉండాలి. అలాగే..జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్య చికిత్సలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి సకాలానికి మందులు అందించాలి. ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేదనే మాట వినపడకూడదు.. ఖాళీలు ఉండకూడదు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూత నిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న దానిపై నిరంతరం సమీక్ష చేయాలి. దిగువస్థాయి వైద్య సిబ్బంది నుంచి సకాలానికే ఇండెంట్ వస్తే వారికి తగిన సమయానికి మందులు ఇచ్చేందుకు వీలు అవుతుంది. ఫ్యామిలీ డాక్టర్ ప్రతి గ్రామానికీ వెళ్తున్నందున అదే సమయంలో వారికి మందులు అందాయా? లేవా? అనే దానిపై పరిశీలన చేయాలి. జనవరి1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం-2 రెండోదశ కార్యక్రమాలు నిర్వహించాలి".. అని అధికారులకు ఆదేశించారు

# 5-18 సంవత్సరాల పిల్లలందరూ ఖచ్చితంగా బడుల్లోనే ఉండాలి

## జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 05 - గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేలో భాగంగా చిన్న చిన్న కారణాలవల్ల బడికి వెళ్ళని బడి ఈడు పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలకు పంపేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పిలుపునిచ్చారు. మంగళవారం డిఇఓ కార్యాలయంలోని జిఈఆర్ సర్వేపై ఏర్పాటు చేసినక మాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేలో భాగంగా వాలంటీర్ల బృందాలు అన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలకు పంపేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. మండల తాసిల్దారు, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, ఎంఈఓ, పాఠశాల హెడ్మాస్టర్ల ఆధ్వర్యంలో పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో నమోదు కాని పిల్లలను వెంటనే నమోదు చేయించి జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేయాలని డిఈఓ ను ఆదేశించారు. 5-18 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడి బయట ఉండకుండా ఖచ్చితంగా పాఠశాలల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు వాలంటీర్ల పనితీరుపై కూడా స్క్వాడ్ ను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు.6 సచివాలయాలను జోనల్ గా తీసుకొని సర్వేలో గుర్తించిన బడి ఈడు పిల్లలను ఖచ్చితంగా పాఠశాలల్లో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మండల స్పెషల్ అధికారులు జిఈఆర్ సర్వేపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బడి ఈడు పిల్లలను గుర్తించి తల్లిదండ్రులను ప్రోత్సహిస్తున్నారన్నారు. రూరల్ మండలాలలో డ్రాపవుట్స్ లేరని, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు తదితర పట్టణ ప్రాంతాల్లో అదనంగా మరొక జిల్లా అధికారిని ఏర్పాటు చేసి డ్రాపవుట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. బడి ఈడు పిల్లను పాఠశాలలకు పంపినందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.×జిఈఆర్ సర్వే పై విద్యార్థి సంఘాలతో సమావేశం నిర్వహించి డ్రాపవుట్స్ ఉన్న పిల్లలను గుర్తించి బడులకు పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించామని డీఈవో కలెక్టర్ కు నివేదించారు.అనంతరం జిల్లా కలెక్టర్ తిరుగు ప్రయాణంలో ఎస్పీజీ గ్రౌండ్ సమీపంలో ఉన్న ముగ్గురు పిల్లల వివరాలు అడిగి తెలుసుకుంటూ ఎందుకు బడి బయట ఉన్నారని ప్రశ్నిస్తూ తిరిగి పాఠశాలలకు పంపేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు







హైదరాబాద్: ( విభారె) తెలంగాణ రాష్ట్ర మూడవ ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్ రెడ్డి(54) ప్రమాణం చేయబోతు న్నారు. సీఎల్పీ నేతగా ఆయన పేరు ను అధికారి కంగా ప్రకటించింది కాం గ్రెస్ పార్టీ.మంగళవారం సాయంత్రం ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ నిర్ణయం వెల్లడించారు. ఒకవైపు ప్రకటన జరుగుతున్న సమయం లోనే.. రేవంత్‌రెడ్డి హుటాహుటిన ఢిల్లీకి బయల్దేరారు. ఎల్లుండి ఉదయంపదిన్నర గంటల ప్రాంతంలో తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా రేవంత్ ప్రమాణం చేయనున్నా రు. నిన్న ఎమ్మెల్యేల అభిప్రాయ సేకరణ, ఇవాళ ఢిల్లీ పరిణామాల తర్వాత మంగళవారంసాయంత్రంజరిగిన సీఎల్పీ భేటీ అయ్యాక ఈ నిర్ణయం వెల్లడించింది. పలువురు సీనియర్ల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయిన ప్పటికీ.. మెజార్టీ ఎమ్మెల్యేల అభిప్రా యం పరిగణనలోకి తీసుకున్న పార్టీ అధిష్టానం, రేవంత్ పేరునే ఖరారు చేసింది. స్వతంత్రుడిగా అసెంబ్లీలోకి..: రాజకీయ అటుపోట్లు, ఒడిదుడుకులను ఎదుర్కొని సీఎంపదవిస్థాయికి ఎదిగిన రేవంత్ ప్రస్థానం ఆసక్తికరమే. జడ్పీటీసీ మెంబర్‌గా స్వతంత్రఅభ్యర్థిగావిజయంసాధించిప్రత్యక్ష రాజకీయాల్లో అడుగు పెట్టిన రేవంత్.. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నెగ్గి శాసన మండలి సభ్యుడిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. అక్కడ టీడీపీఅధినేతచంద్రబాబునాయుడికిదగ్గరై..2009లో కొడంగల్ నియోజక వర్గంనుంచిటీడీపీఅభ్యర్థిగా 6వేలకు పైగా మెజార్టీతో నెగ్గి శాసనసభకి చేరారు. తిరిగితెలంగాణరాష్ట్రఏర్పాటు తర్వాత 2014 అసెంబ్లీ ఎన్నికల్లోనూ కొడంగల్ నుంచే పోటీ చేసి..14వేల మెజార్టీతో మళ్లీ నెగ్గారు. ఆపై అసెంబ్లీలో ఆయన్ని ఫ్లోర్ లీడర్‌గా నియమించింది టీడీపీ. అయితే 2017 అక్టోబర్‌లో కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం నడుమ.. ఆయన్ని ఆ పదవినుంచి తప్పించగా,చివరకు 2017 అక్టోబర్ 31వ తేదీన ఆయన కాంగ్రెస్‌లో చేరారు.2018 ఎన్నికల్లో కొడంగల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి పట్నం నరేందర్‌రెడ్డి చేతిలో తొలి ఓటమి చవిచూశారు. అసెంబ్లీ ఎన్నికల్లోఓడినా.. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం నుంచికాంగ్రెస్ అభ్యర్థిగాపోటీచేసి10వేలఓట్లమెజార్టీతోగెలుపొందారాయన.దూకుడు స్వభావం ఉండడం, కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీసే తత్వం ఆయనకు డైనమిక్ లీడర్ అనే గుర్తింపును జనాల్లో తెచ్చిపెట్టాయి.

# ప్రపంచంలోనే తిరుగులేని ఆర్థిక శక్తిగా భారత్



న్యూఢిల్లీ డిసెంబర్ 05 ( విభారె) ప్రపంచంలో భారతదేశం బలీయమైన ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతోందని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. అత్యధిక జీడీపీ కలిగిన దేశాలలో 10వ స్థానంలో ఉన్న భారత్ పదేళ్ళ వ్యవధిలో 5వ స్థానానికి చేరిందని కొనియాడారు.వచ్చే అయిదేళ్ళలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను అధిగమించి ప్రపంచంలో 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక స్థితిగతులు అన్నఅంశంపైమంగళ వారం రాజ్యసభలో జరిగిన చర్చలో విజయసాయి రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.అత్యంత వేగంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి : విజయ సాయి రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు యావత్తు మందకొడిగా సాగుతున్న నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా ముందుకు పోతోం దని అన్నారు. గత ఏడాది దేశ జీడీపీ భారీగా పెరిగి 7.2 శాతంగా నమోదైం ది. ఆవిర్భవిస్తున్న ఆర్థిక వ్యవస్థలతో పోల్చుకుంటే ఇది రెండు రెట్లు ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ క్వార్టర్లో దేశ జీడీపీ 7.6 శాతం వృద్ధితో మార్కెట్ అంచనాలను మించిపోయిందని గుర్తు చేశారు.

**పన్నుల వసూళ్ళలో గణనీయమైన వృద్ధి :** పన్నుల వసూళ్ళలో నానాటికి సాధిస్తున్న గణనీయమైన వృద్ధి భారత్ ఆర్థిక పురోగతికి ఇంధనంలా మారింది. పదేళ్ళలో ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 160 శాతం పెరిగాయి. 2013-14 మధ్య 6.4 లక్షల కోట్ల రూపాయలు ఉన్న ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 2022-23 నాటికి 16.6 లక్షల కోట్లకు చేరాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో పన్నుల వసూళ్ళు18 శాతంపెరిగాయి.ఈ ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్ళు 13.3 లక్షల కోట్లు. అంటే సగటున 1.66 లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్ళు జరుగుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 12 శాతం పెరిగింది. పన్నులు పెద్దగా పెంచకుండానే ఇంత భారీగా పన్నులు వసూళ్ళు జరగడం వెనుక ప్రభుత్వ సామర్థ్యం, పనితీరు స్పష్టం అవుతున్నాయని విజయసాయి రెడ్డి అన్నారు.డిజిటల్ చెల్లింపుల్లో రికార్డులు :డిజిటల్ చెల్లింపుల రంగంలో అగ్రదేశాలను అధిగమించి భారత్ దూసుకుపోతోంది. 2022లో దేశంలో 89 మిలియన్ల డిజిటల్ లావాదేవీలు నమోదయ్యాయి. డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అనుసరిస్తున్న అన్ని దేశాలను కలుపుకున్నా భారత్‌లో జరిగినన్ని డిజిటల్ లావాదేవీలు జరగలేదు. అంటే ప్రపంచ దేశాలలో జరిగిన రియల్ టైంపేమెంట్లలోపైగాభారత్‌లోనే జరిగాయని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. పడిపోతున్న రూపాయి మారకం విలువ : దేశ ఆర్థిక రంగం శరవేగంగా విస్తరిస్తున్న ఈ తరుణంలో డాలర్‌తో రూపాయి మారకం విలువ కూడా అంతే వేగంగా పడిపోవడం పట్ల విజయసాయి రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. 2022లో ఆసియా కరెన్సీలోకెల్లా మారకం విలువలో తీవ్ర ఒడిదుకులకు లోనైన కరెన్సీ రూపాయి. మొదటిసారిగా డాలర్‌తో రూపాయి మారకం విలువ 80 రూపాయలు దాటేసింది.ప్రస్తుతం ఒక డాలర్‌కు రూపాయి విలువ 83 రూపాయల 40 పైసలకు చేరిందని అన్నారు. గడిచిన అయిదేళ్ళుగా రూపాయి మారకం విలువ ఇలా క్షీణిస్తూనే ఉంది. ముడి సరుకులు, ఆయిల్ దిగుమతులపై భారత్ భారీగా ఆధారపడినందున దీని ప్రభావం దేశంలోని ఉత్పాదక రంగంపై తీవ్రంగా పడిందని అన్నారు. రూపాయి మారక విలువ క్షీణత ప్రభావంతో .రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం రూపాయి మారక విలువ క్షీణతతో ద్రవ్యోల్బణం 15 బేసిస్ పాయింట్లు పెరిగి సామాన్యుడిపై మరింత భారం పడింది.

# సంపాదకీయం

బుధవారం 06-12-2023

## మోడీ..హ్యాట్రిక్... పక్కానా

సార్వత్రిక ఎన్నికల్లో 400ఎంపీ స్థానాలు గెలుచుకుంటామం టున్నారు బీజేపీ నేతలు. రాజస్థాన్, ఎంపి, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాలే తమ ధీమాకు కారణమని చెబుతున్నా రుసెమీ ఫైనలో.. క్వార్టర్ ఫైనలో ఎవరికి నచ్చింది వాళ్లు పిలుచుకోవచ్చు కానీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మాత్రం బీజేపీలో జోష్‌ను నింపాయి. సార్వత్రిక ఎన్నికలకు మరికొన్ని నెలలే సమయం ఉండగా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ లో బీజేపీ సాధించిన విజయాలు ఆ పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సహాన్ని తీసుకొచ్చాయి. అటు కాంగ్రెస్‌సైతం తెలంగాణను గెలుచుకున్నా.. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో అధికారాన్ని పోగొట్టుకుంది. మధ్యప్రదేశ్‌లోనూ శివరాజ్‌సింగ్ చౌహన్ దెబ్బకు చేతులేత్తేసింది. ఇది కాంగ్రెస్‌కు గట్టి దెబ్బగానే చెప్పాలి. మిజోరం ఎన్నికల ఫలితాలను పక్కన పెడితే మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ గెలవడం విశేషం. అంటే బీజేపీ 3-1తేడాతో ఈ సెమీస్ విజయాన్ని సాధించింది. తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాలను బీజేపీ గెలుచుకుంది. కాంగ్రెస్ తెలంగాణతో సరిపెట్టుకుంటే బీజేపీ రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విజయఢంకా మోగించింది. ఈ విజయాలతో బీజేపీ ఖాతాలో 12 రాష్ట్రాలు వచ్చి చేరాయి. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, అసోం, చత్తీస్గఢ్, హర్యానా, ఉత్తరాఖండ్, త్రిపుర, మణిపూర్, గోవా, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ సోలోగా ప్రభుత్వాన్ని రన్ చేస్తోంది. మహారాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, సిక్కింలలో సంకీర్ణ ప్రభుత్వాల్లో భాగంగా ఉంది. అటు కాంగ్రెస్ పరిస్థితి మాత్రం బీజేపీకి పూర్తి భిన్నంగా ఉంది. దేశ జనాభాలో కేవలం 8.51 శాతం ఉన్న కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ అధికారంలో ఉంది. 2019 ఏప్రిల్ 11 నుంచి మే 19 వరకు ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఓట్లను లెక్కించి మే 23న ఫలితాలు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 303 స్థానాలు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్డీఏ కూటమి సంఖ్యను కలపకుండానే బీజేపీ 272 మ్యాజిక్ ఫిగర్‌ను క్రాస్ చేసింది. లోక్‌సభలో మొత్తం 543 ఎంపీ సీట్లకు ఎన్నికలు జరుగుతాయి. వీటిలో అత్యధికంగా ఎంపీల సంఖ్య ఉన్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్. యూపీలో మొత్తం 80 ఎంపీ సీట్లు ఉన్నాయి.రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ ఈ మూడు(రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్) రాష్ట్రాల్లో బీజేపీ భారీగా ఎంపీ స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందా లేదా అన్నదానిపై విశ్లేషకులు భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలను సార్వత్రిక ఎన్నికలను ప్రజలు ఒకేలాగా చూడరని కొంతమంది వాదిస్తుండగా.. అసెంబ్లీ రాష్ట్రాల గెలుపే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కనిపించే అవకాశాలు ఉంటాయని మరికొంతమంది వాదిస్తున్నారు. గత ఎన్నికల్లో రిజల్ట్స్ ఎలా వచ్చాయెూ ఓ సారి గుర్తు చేసుకోమంటున్నారు.మొత్తం 25 ఎంపీ స్థానాలున్న రాజస్థాన్‌లో గత 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 24 సీట్లు గెలుచుకుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినా పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం కనీసం ఖాతా తెరవలేకపోయింది ఎఔఅ. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ బొక్కబోర్లా పడడంతో రానున్న జనరల్ ఎలక్షన్స్‌లో ఏ మేరకు రాణిస్తుందో చూడాలి. ఛత్తీస్‌గఢ్‌లో గత సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. మొత్తం 11 ఎంపీ స్థానాలకు 9 స్థానాలను గెలుచుకుంది. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ గెలిచింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ బీజేపీ విజయం సాధించింది. ఇది బీజేపీకి కంచుకోటగా మారిన రాష్ట్రం. మొత్తం 29 ఎంపీ స్థానాలున్న మధ్యప్రదేశ్‌లో 2019 సార్వత్రిక ఎన్నికల్లో 28 స్థానాలను గెలుచుకుంది బీజేపీ. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను మట్టికరిపించింది. దీంతో రానున్న ఎన్నికల్లోనూ మధ్యప్రదేశ్‌లో బీజేపీ భారీగా ఎంపీ స్థానాలను గెలుచుకునే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు.ఐదు రాష్ట్రల ఎన్నికల్లో మొత్తం 21 ఎంపీలను ఎమ్మెల్మే అభ్యర్థులుగా బరిలోకి దింపింది బీజేపీ. వారిలో 9మంది ఓటమి చవిచూశారు. ఓడిన వారిలో మధ్యప్రదేశ్ నివాస్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కేంద్ర మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే కూడా ఉన్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఏడుగురు చొప్పున, ఛత్తీస్‌గఢ్‌లో నలుగురు, తెలంగాణలో ముగ్గురు ఎంపీలను ఆ పార్టీ బరిలోకి దింపింది. వీరిలో నలుగురు కేంద్రమంత్రులు ఉన్నారు. తెలంగాణలో పోటీ చేసిన బీజేపీ ఎంపీలంతా ఓడిపోయారు. వీరంతా రానున్న ఎన్నికల్లో మళ్లీ ఎంపీ స్థానాలకు పోటి చేసే అవకాశాలు ఉన్నాయి. ఇది కూడా బీజేపీకి ప్లస్ అంటున్నారు విశ్లేషకులు. ఎన్నికల్లో బీజేపీ పెద్ద రాష్ట్రాల్లో అత్యధిక సీట్లు గెలుచుకోని కూటమితో సంబంధం లేకుండానే సోలోగానే ప్రభుత్వం ఏర్పాటు చేసే విక్టరీ కొట్టింది. యూపీలో మొత్తం 80 స్థానాలుంటే అందులో 62 స్థానాలు గెలుచుకోగా.. వచ్చే ఏడాది కూడా ఉత్తరప్రదేశ్‌లో ఇదే స్థాయి గెలుపు ఉంటుందన్న అంచనా ఉంది. ఇటు యూపీ తర్వాత అత్యధిక స్థానాలున్న మహరాష్ట్ర(48)లో బీజేపీ గత ఎన్నికల్లో 23ఎంపీ స్థానాలు గెలుచుకోగా.. ప్రస్తుతం శివసేనలోని షిండే వర్గంతో కలిసి ప్రభుత్వాన్ని నడుపుతోంది. ఇటు వెస్ట్ బెంగాల్‌లో థగ్ ఆఫ్ వార్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తం 42 ఎంపీ స్థానాలున్న పశ్చిమబెంగాల్‌లో గత ఎన్నికల్లో బీజేపీ 18స్థానాలతో సరిపెట్టుకుంది. ఇటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓడిపోయింది. ఇక అధికారంలో ఉన్న మమత బెనార్జీ టీఎంసీ ప్రస్తుతం ఇండియా కూటమిలో భాగంగా ఉంది. అటు బీహార్‌లో 40ఎంపీ స్థానాలు ఉండగా.. గతంలో మిత్రపక్షంగా ఉన్న నితీశ్‌కుమార్ మోదీతో వీడిపోయి ఇండియా కూటమికి మద్దతుగా నిలుస్తున్నాడు.

# తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో కుండపోత

**భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు వంకలు**
**ధాన్యం తడవకుండా అధికారుల చర్యలు**
**పలుచోట్ల ధాన్యం కొనుగోళ్లు చేపట్టిన అధికారులు**
**సహాయక చర్యల్లో అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు**



విజయవాడ,డిసెంబర్5 : రాష్ట్రంలో మిచౌంగ్ తుపాను ప్రభావంపై అప్రమత్తంగా ఉన్నట్లు చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి తెలిపారు. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారని అన్నారు. తుపాన్ కారణంగా నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అత్యధికంగా వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నూ వర్షపాతం నమోదు అవుతోంది. 8 జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను పంపారు. బుధవారం సాయంత్రం వరకు వర్షాలు కురుస్తాయని అంటున్నారు. సాయంఓణ 22 కోట్లు తక్షణ చర్యలు కోసం విడుదల చేశామని సిఎస్ తెలిపారు. లక్ష టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. 4 లక్షల టన్నుల ధాన్యాన్ని తడవకుండా చర్యలు తీసుకున్నాం. 11 వేల మంది పునరావాస కేంద్రాల్లో ఉన్నారు. అందరికి ఆహారం, నిత్యావసరాలు, ఆర్థిక సహాయం అందిస్తున్నాం అన్నారు. తుపాను ప్రభావంతో కలిగే నష్టాన్ని వెంటనే అంచనా వేసి కేంద్రానికి పంపిస్తాం అన్నారు. వర్షాలు అధికంగా ఉన్న చోట పాఠశాలలకు సెలవు ప్రకటిం చామని, ఇప్పటివరకు ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెనాలి మండలం ఖాజీపేట, కొలకలూరులో మిచౌంగ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా వ్యవసాయాధి కారి నున్న వెంకటేశ్వర్లు సందర్శించారు. ప్రత్తిపాడులో పొంగుతున్న ప్రత్తిపాడు-గొట్టిపాడు మధ్యనున్న లోలెవల్ చప్టా వద్ద పోలీసుల పహారా కాసారు. ప్రయాణీకుల భద్రత దృష్ట్యా రాకపోకలు నిలిపివేసారు. కోనసీమ ముఖద్వారం రావులపాలెం ఆర్‌టీసీ బస్సు స్టాండ్ నీటమునిగిపోయింది. తుఫాన్ ప్రభావంతో ఉప్పాడ తీరంలో కోత గురయిన ప్రాంతాలను పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు సందర్శించారు. ఉప్పాడ,మాయపట్నం,సుబ్బంపేటలో బైక్ మీద తిరుగుతూ తుఫాన్ సహాయక చర్యలు పరిశీలించారు. నెల్లూరు జిల్లాలో మిచౌంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. గొలగమూడి,అనికేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి,బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. బాధితులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, బాధితులకు దుప్పట్లు, ఆహారం అందజేసారు. కనుపూరు చెరువు ఆయుకట్టను జిల్లా కలెక్టర్ హరి నారాయణ్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. ఇదిలావుంటే కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం పీతలావ, వర్లగొంది తిప్ప గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు. నిడమర్రు, చిన్న గొల్లపాలెం, పడతడిక, ఇంతేరు సముద్ర తీరం వెంబడి 75 మంది అదనపు పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ జాషువా తెలిపారు. కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో భారీ వర్షంతో చేతికి అంది వచ్చిన వరిచేలు నేలకు ఒరిగింది. శ్రమించి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ఈ తుపాను కారణంగా చేతికి అందకుండా పోయిందని రైతుల ఆవేదన చెందారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భక్తుల భద్రతా దృష్ట్యా తిరుమల ఘాట్ రోడ్డు మార్గంలో ఆంక్షలు విధించారు. వర్షాల కారణంగా రెండు ఘాట్ రోడ్లలో పొగ మంచు దట్టంగా కమ్ముకుంది. దీంతో వాహన రాకపోకులకు అంతరాయం కలుగుతోంది.అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు ముందున్న వాహనాలు సరిగా కనపడక ఇబ్బందులకు గురవుతున్నారు. తద్వారా వాహనాలు, ప్రయాణికులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వర్షాలు తగ్గి సాధారణ స్థితి వచ్చేంత వరకు రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలను ఉదయం 6 నుండి సాయంత్రం 8 వరకు మాత్రమే అనుమతించేలా చర్యలు తీసుకున్నారు.వరద బాధితులకు అండగా నిలుస్తూ అవసరమైన ఏర్పాట్లను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చేపడుతున్నారు. అప్రమత్తంగా ఉండాలని, ఏ అవసరమొచ్చిన తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. పూలవాని గుంట, గొల్లవాని గుంట ప్రాంతాల్లో వరద బాధితులను పరామర్శించారు. పునరావాస కేంద్రాలకు తరలించిన వారితో పాటు అవసరమైన ప్రాంత ప్రజలకు పునరావాస కేంద్రాలకు రాలేని పరిస్థితి ఉన్నా సరే అలాంటి వారికి ఆహార పానియాలను అందజేయాలని తహశీల్దార్ వెంకట రమణను ఆదేశించారు. బాపట్ల జిల్లా చీరాలలో 10 నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో చీరాలలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. తీరప్రాంతంలోని 25 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విపత్తును ఎదుర్కొనేందుకు 16 మంది ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని అధికారులు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. చీరాల తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో మరో మూడు రైళు రద్దు చేశారు. గూడూరు-రేణిగుంట, రేణిగుంట-గూడూరు, తిరుపతి-పుల్ల రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. హౌరా కన్యాకుమారి రైలు దారి మళ్లించారు. రైళ్ల రాకపోకలపై తుపాను ఎఫెక్ట్ పడింది. హైదరాబాద్ నుంచి దక్షిణాదికి రైళ్లు నిలిచిపోగా, ఉత్తరాది నుంచి వచ్చే వాటికీ బ్రేక్ వేశారు. ఇప్పటికే 150కిపైగా రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే తెలిపింది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని రైల్వే అధికారులకు జీఎం ఆదేశాలు ఇచ్చారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలో 4000 వేలమంది రైతుల వద్ద నుండి ఆన్‌లైన్‌లో 17,450, ఆఫ్ లైన్‌లో 1504 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. పెద్దాపురం మండలంలో 832 మంది రైతుల వద్ద నుండి ఆన్‌లైన్‌లో 4303, ఆఫ్‌లైన్‌లో 369 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. రెండు మండలాల్లో 80 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. తుపాన్ ప్రభావంతో ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు నెల్లూరు జిల్లా సోమశిల జలాశయానికి వరద కొనసాగుతున్నది. తుపాను ప్రభావంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా కుండపోత వర్షం కురిసింది. పశ్చిమ గోదావరి జిల్లాకు రెడ్ ఎలర్ట్, ఏలూరు జిల్లాకు ఆరెంజ్ ఎలర్ట్ ప్రకటన చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. నర్సాపురం, మొగల్తూరు రెండు మండలాల్లో 12 తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు గుర్తించారు. భీమవరం కలెక్టర్ కార్యాలయంలో 'మిచాంగ్' తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అత్యవస సహాయం కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ 08816 299219...ఏర్పాటు అయ్యింది. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. జిల్లాలో 1. 40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. బాపట్ల, కోనసమీ, తూర్పుగోదావరి, కాకినాడ, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, పశ్చిమగోదావరి జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం చేసారు. పలు జిల్లాల్లో తుపాను ప్రభావంతో భారీ వర్షపాతం నమోదు అయ్యింది. కోనసీమలో86, క్రిష్నా జిల్లాలో 55, బాపట్ల జిల్లాలో 64, నెల్లూరు జిల్లాలో 55, చిత్తూరు జిల్లాలో 93 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. గత రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలు. 10 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదు అయ్యింది. తిరుపతి జిల్లా కోటలో అత్యధికంగా 388 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో సున్నపువాగులో చిక్కుకున్న బండారు ప్లలెకు చెందిన శివ, వెంకటేష్ లను రక్షించారు.

# ప్రతిపక్ష నేత ఎవరు..?





హైదరాబాద్, డిసెంబర్ 5, తెలంగాణ ఎన్నికలు మగిశాయి. పదేళ్ల తర్వాత కారు జోరుకు తెలంగాణ ప్రజలు బ్రేకు వేశారు. తెలంగాణ తెచ్చిన పార్టీగా బీఆర్ఎస్ పదేళ్లపాటు హవా చూపించగా... ఈ ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను గుర్తించి ప్రజలు పట్టం కట్టారు. ఇక తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా రేవంత్ రెడ్డి ఉండగా, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎవరన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 సీట్లతో అధికార పీఠం దక్కించుకోగా, బీఆర్ఎస్ 39 సీట్లకు పరిమితమై ప్రతిపక్షహోదా దక్కించుకుంది. అయితే అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఎవరికి బీఆర్ఎస్ పట్టం కట్టనుందన్నది ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఈ ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి స్థానాల్లో పోటీ చేసి గజ్వేల్ నుంచి గెలుపొందగా, కామారెడ్డిలో ఓడిపోయారు. గజ్వేల్ లో కేసీఆర్ 45,031 ఓట్ల మెజార్టీతో విజయ సాధించారు. ఇక ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సిరిసిల్ల నుంచి పోటీ చేసి 29,687 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు సిద్దిపేట నుంచి 82,808 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ క్రమంలో అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఎవరు ఉంటారన్న అంశం ఇప్పుడు చర్చాంశనీయంగా మారింది.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో టీఆర్ఎస్ పార్టీ 26 స్థానాలు గెల్చుకుంది. కేసీఆర్ మాత్రం ఆ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేశారు. దీంతో పార్టీ శాసనసభా పక్ష నేతగా జి.విజయరామారావు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2009లో జరిగిన ఎన్నికల్లో గులాబీ పార్టీ పది స్థానాలల్లో గెలిచింది. అప్పుడు పార్టీ ఎల్పీ లీడర్ గా ఈటల రాజేందర్ ఎన్నికయ్యారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘన విజయంసాధించి అధికార పీఠం దక్కించుకుంది. శాసన సభా పక్ష నేతగా కేసీఆర్ ఎన్నికై, ముఖ్యమంత్రిగా పదేళ్ల పాటు పాలన సాగించారు. అయితే ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎల్పీ లీడర్ గా, అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉండేందుకు అంగీకరిస్తారా..?లేదా.. పార్టీలో మిగతా సీనియర్లకు ఆ బాధ్యతలు అప్పగిస్తారా అన్న విషయంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల ఫలితాల అనంతరం డీలా పడ్డ బీఆర్ఎస్ నేతలంతా గప్ చుప్ గా ఉన్నారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు, కవిత మాత్రం ప్రజా తీర్పుకు అనుగుణంగా పని చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రగతి భవన్ ను ఖాళీ చేసి తన ఫాం హౌస్ కు వెళ్లిపోయారు. అయితే ఇవాళ గెలిచిన పార్టీ ఎమ్మెల్యేలతో, పోటీ చేసిన అభ్యర్థులతో కేటీర్ సమావేశమయి ఓటమిపై విశ్లేషణ, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. అయితే పార్టీ ఎల్పీ మీటింగ్ ఎప్పుడు జరుగుతుంది. ఎల్పీ లీడర్ ఎన్నికపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదు. అయితే రేవంత్ రెడ్డి సీఎంగా, అసెంబ్లీ శాసన సభాపక్షనేతగా ఉండగా, పదేళ్ల పాటు సీఎంగా పని చేసిన కేసీఆర్ ఎల్పీ లీడర్ గా ఉండే అవకాశం లేదని గులాబీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో రేవంత్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం, మాట్లాడనివ్వకుండా అడ్డుపడటం వంటి సంఘటనల దృష్ట్యా అసెంబ్లీలో పలుచన కాకుండా ఉండాలంటే కేసీఆర్ వంటి సీనియర్ రాజకీయ నేత ఆ బాధ్యతలు చేపట్టకపోవడమే మంచిదన్న అభిప్రాయం ఆ పార్టీలో వ్యక్తమవుతోంది. అసెంబ్లీలో రేవంత్ ప్రతీకార చర్యలు చేపడితే తమ పార్టీ అధినేత అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుంది కాబట్టి ఆ దిశగా పార్టీ అధినేత నిర్ణయాలు ఉండవని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ కే శాసన సభా పక్ష నేత బాధ్యతలు అప్పగించవచ్చన్న ఉహాగానాలు గులాబీ పార్టీలో మొదలయ్యాయి. ఎన్నికల్లో పార్టీ నేతల అభ్యర్థుల కోసం 70 రోడ్ షోలు, 30 బహిరంగ సభల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో ఎమ్మెల్యేలను నడిపిండే బాధ్యతను కేసీఆర్ కేటీఆర్ కే అప్పగిస్తారని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. రానున్న రోజుల్లో పార్టీ పటిష్టం చేయడంతో పాటు, పార్టీలో తన వారసుడిగా కేటీఆర్ స్థానం మరింత బలోపేతం చేసే వ్యూహంలో భాగంగా కేసీఆర్ నిర్ణయం ఉండవచ్చని, అందులో భాగంగా బీఆర్ఎస్ ఎల్పీ బాధ్యతలు కట్టబెట్టవచ్చని చెబుతున్నారు. అయితే కేటీఆర్ కు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ గాను, శాసన సభలో ఫ్లోర్ లీడర్ వంటి రెండు కీలక బాధ్యతలు అప్పగిస్తే, ఒకే వ్యక్తికి రెండు పదవులు ఇవ్వడం విమర్శలకు తావిస్తుందేమోనన్న చర్చ జరుగుతోంది. అయితే ప్రాంతీయ పార్టీల్లో ఇదంతా సర్వసాధారణమేనని కేటీఆర్ కు ఎల్పీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు కొట్టిపారేయలేమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో వ్యవహరించే తీరుతో కేటీఆర్ మరింత గట్టి నాయకుడిగా ఎదుగుతాడని చెబుతున్నారు.పార్టీలో సీనియర్ గా, ట్రబుల్ షూటర్ గా, సీనియర్ మంత్రిగా, అసెంబ్లీలో పలు మార్లు అధికార పక్షంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా ఆయా పార్టీలను ఇరుకనపెట్టగల నేతగా హరీష్ రావుకు పేరుంది.కేసీఆర్ తర్వాత పార్టీలో సీనియర్ లీడర్ గా ఆయనకు గౌరవం ఉంది. ఈ ఎన్నికల్లో హరీశ్ రావు 59 పైగా నియోజకవర్గాల్లో 80 వరకు ప్రచార సభల్లో పాల్గొని పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రచారం నిర్వహించారు. వర్కింగ్ ప్రసిడెంట్ గా కేటీఆర్ ఉన్నందున, ఎల్పీ పదవి హరీశ్ రావుకు దక్కే అవకాశాలను కొట్టిపారేయలేమని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. అసెంబ్లీలో దీటుగా రేవంత్ రెడ్డిని ఎదుర్కోగల శక్తి హరీశ్ రావుకుందని, కేసీఆర్ ఛాయిస్ హరీశ్ రావు కావచ్చని చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఈ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు రావడంతో అటు వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ కు, శాసన సభలో ఎల్పీ లీడర్ గా హరీశ్ రావు కు అప్పగిస్తే.. పార్టీలో ఇతరులెవరికీ కీలక పదవులు ఇవ్వరాఅన్న విమర్శలు తప్పవన్న చర్చ ంది. ఇదే అంశంపై అధికార కాంగ్రెస్ నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందేమోనని కారు పార్టీ నేతలు చెబుతున్నారు. రెండు కీలక పదవులు తన కుటుంబంలో వ్యక్తులకే కట్టబెట్టరన్న అపప్రదను బీఆర్ఎస్ ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు.

# దివిసీమకు భారీ ముప్పు

విజయవాడ, డిసెంబర్ 5, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో మిగ్‌జాం తుపాను బీభత్సం సృష్టించబోతోంది. తీరం దాటే ప్రాంతమైన దివిసీమకు భారీ ముప్పు పొంచి ఉంది. దివిసీమ ప్రజలు భయంభయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. తీవ్ర రూపం దాల్చిన తుపాను నెల్లూరు, మచిలీపట్నం మధ్య తీరం దాటే ఛాన్స్ ఉందని చెప్పడంతో ఓడరేవుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. మచిలీపట్నంలో ఏడో నెంబర్ ప్రమాద హెచ్చరిక ఎగరేశారు. నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ఎక్కడి కక్కడ శిబిరాలు ఏర్పాటు చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలను, తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలను సురక్షిత శిబిరాలకు తరలిస్తున్నారు. వారి కోసం మందులు, ఆహార ధాన్యాలు, చిన్న పిల్లలకు పాలు సిద్ధం చేశారు. కోత కోసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మిగతా పంట నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎవరూ కోతలు చేయొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వేటకు వెళ్లొద్దని సూచిస్తున్నారు. ఇప్పటికే తుపాను ప్రభావిత జిల్లాల్లో మూడు రోజుల నుంచి భారీగా వర్షాలు పడుతున్నాయి. దీని కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కృష్ణా జిల్లా వ్యాప్తంగా సోమవారం ఒక్కరోజే 23 మిల్లీ మీటర్ల వర్ష పాతం నమోదు అయింది. తుపాను ప్రభావంతో ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది. ఎవరూ ఎలాంటి ప్రత్యేక క్లాస్‌లు పెట్టొద్దని అధికారులు ఆదేశించారు. తుపానుపై సమీక్ష నిర్వహించిన సీఎం జగన్... ఎక్కడా ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని సూచించారు. సహాయక పునరావాస కేంద్రాల విషయంలో రాజీ వద్దని అన్నారు. దీంతో రెవెన్యూ శాఖ ఐదు జీవోలు విడుదల చేసింది. ఆయా జిల్లాల కలెక్టర్లు 11 కోట్లను అత్యవసరంగా విడుదల చేసుకునే వెసులుబాటు కల్పించింది. సహాయక చర్యల కోసం నెల్లూరులో నాలుగు, బాపట్లలో మూడో, కృష్ణాలో రెండు తిరుపతి ప్రకాశం జిల్లాలో ఒక్కో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసి ఉంచారు.

# తిరుమలలో రికార్డ్ స్థాయి వానలు

తిరుమల, డిసెంబర్ 5, మిచౌంగ్ తుఫాన్ ప్రభావం ఏడుకొండలపై తీవ్రంగా చూపింది. గత నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి తిరుమలలో గత 24 గంటల్లో 100 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, శేషాచలంలోని జలాశయాలు పూర్తిగా జలకళ సంతరించుకుంది. తుఫాన్ ప్రభావం తీవ్రతరం కారణంతో భారీగా వరద నీరు జలాశయాలకు చేరుకోవడంతో పూర్తి స్థాయిలో నిండుకున్నాయి. దీంతో ఉదయం పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార డ్యాంల గేట్లను టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎత్తి వేయనున్నారు. పాపవినాశనం డ్యాంకు 697.14 మిల్లీ మీటర్ల నీటి మట్టం ఉండగా, ప్రస్తుతం 693.60 మిల్లీమీటర్ల వరదనీరు చేరుకుంది.. ఇక గోగర్భం డ్యాంకు 2894'0 నీటి మట్టం కలిగి ఉండగా, ప్రస్తుతం 2887 వరకూ వరద నీరు చేరుకుంది. ఆకాశగంగ డ్యాంకు 865.00 మిల్లీమీటర్ల వరకూ నీట్టమట్టం కలిగి ఉండగా ప్రస్తుతం 859.80 వరద నీరు చేరుకుంది. 898.24 నీటిమట్టం కలిగిన కుమారధార డ్యాంకు ప్రస్తుతం 896.20మిల్లీలీటర్ల వరద నీరు చేరుకుంది.. 898.28 మిల్లీలీటర్ల నీటిమట్టం కలిగిన పసుపుధార డ్యాంకు 895.90మిల్లీ లీటర్ల వరద నీరు చేరుకుంది. రాబోయే 214 రోజులకు జలాశయాల్లోని నీరు టీటీడీ అవసరాలకు ఉపయోగపడుతుంది.తుఫాను వలన ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా రెండు ఘాట్ రోడ్లలో పొగ మంచు దట్టంగా కమ్ముకుంది. ఆ కారణంగా వాహన రాకపోకులకు అక్కడక్కడ అంతరాయం కలుగుతోంది. ద్విచక్ర వాహనదారులు తమ ముందున వాహనాలు సరిగా కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉండటంతో వర్షాలు తగ్గి సాధారణ స్థితి వచ్చేంత వరకు రెండు ఘాట్ రోడ్లలో



ద్విచక్ర వాహనాలను ఉదయం 6 నుండి రాత్రి 8 వరకు మాత్రమే అనుమతిస్తాంమని టిటిడి ఆంక్షలు జారీ చేసింది. కనుక భక్తులు ఈ మార్పును గమనించి టిటిడికి సహకరించారని కోరింది. మిచౌంగ్ తుఫాన్ కారణంగా కపిలతీర్థం జలపాతంలో గంగమ్మ పరవళ్లు తొక్కుతోంది. భారీ స్థాయిలో కొండ ప్రాంతం నుంచి వరదనీరు కపిలతీర్థంలో ఉప్పొంగుతోంది. ఇలాంటి రమణీయమైన దృశ్యం చూడాలంటే ప్రతి ఏడాదిలో కార్తీక మాసం వరకు ఆగాల్సిందే. తిరుపతి సమీప ప్రాంతంలో కార్తీక మాసం లో సాధారణంగానే భారీ వర్షపాతం నమోదు అవుతాయి. ఇక తుఫాన్ కారణంగా నీటి ప్రవాహం మరింత పెరిగింది. కపిలతీర్థంలో ఉప్పొంగుతున్న జలపాతాన్ని చూసేందుకు భక్తులు., స్థానికులు ఎంతగానో ఆసక్తి చూపుతున్నారు. అక్కడి సెల్ఫీలు దిగి., బయట ప్రాంతాల్లో ఉన్న బంధుమిత్రులకు వీడియో కాల్ చేసి మరీ చూపుతున్నారు. కపిలతీర్థంలో నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. భక్తుల భద్రత దృష్ట్యా, పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు పుష్కరిణి నీటిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తుల అనుమతిని టీటీడీతాత్కాలికంగా నిలిపివేసింది.భక్తుల తీవ్ర ఇబ్బందులుతిరుమల పుణ్యక్షేత్రంలో గత వారం రోజులుగా కూస్తున్న వర్షానికి ఏడుకొండలు తడిచి ముద్దైంది. పగలు - రాత్రి తేడా లేకుండా ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుండడంతో భక్తులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దింతో తిరుమలకు వచ్చిన భక్తులకు ఓవైపు వర్షంతో పాటుగా మరోవైపు చలి ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వర్ష ప్రభావంతో శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. దర్శనానికి వెళ్లే సమయంలోనూ తిరిగి గదులకు వెళ్లే సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు.తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో కాజ్‌వేల పై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.. ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించింది. కాజ్‌వేలపై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి, అంజూరు, నూరవమాల, కంచనపల్లి,గుండిపేడు,కాళంగి, రంగయ్యగుంట, ఆదవరం వంటి పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాగులు పొంగిపొర్లడంతో పలు గ్రామాల్లో పంటపొలాల్లో నీరు చేరడంతో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు అధికారులు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# ఇంకా ఆగని ఓట్ల రచ్చ

విజయవాడ, డిసెంబర్ 5, ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితాలో అవకతవకల అంశం రాజకీయం దుమారం రేపుతోంది. అధికార వైసీపీ నేతలే ఓటర్ల జాబితాలో టీడీపీ, జనసేన సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని తెలుగు దేశం పార్టీ, జనసేన ఆరోపిస్తున్నాయి. ఇదే అంశంపై ఇరు పార్టీలు అటు ఎన్నికల కమిషన్‌తో పాటు, ఇటు జిల్లాల వారీగా కలెక్టర్లను కలిసి పిర్యాదులు చేస్తున్నారు. ఓట్ల తొలగింపు వ్యవహారంలో కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో తప్పుడు ఓటర్ల జాబితా తయారు చేస్తున్నారని టీడీపీ, జనసేన పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు.ఇప్పటి వరకు ప్రజా సమస్యలపై ఉమ్మడి కార్యాచరణ సిద్ధం చేస్తున్న టీడీపీ, జనసేన పార్టీలు ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్న అవకతవకలపై కూడా కలిసి పోరాటం చేయాలని నిర్ణయానికి వచ్చాయి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితాలో జరిగిన అవతవకలను కేంద్రీకరించి వాటిని ప్రజల్లోకి వెళ్లి వివరించాలని భావిస్తున్నాయి. అందులో భాగంగా రెండు పార్టీలు నేతలు రాష్ట్రంలోని అన్ని నియజకవర్గాల్లోనూ ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాలో పేర్లను పరిశీలిస్తున్నారు. కొత్త ఓటర్ల చేరిక, పోలింగ్ బూత్‌ల మార్పు, ఓటర్ల డబల్ ఎంట్రీపై ప్రతి ఇంటికి వెళ్ళి పరిశీలించనున్నారు.ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నా నేపథ్యంలో ప్రజా సమస్యలు ప్రభుత్వ వైఫల్యాలతో పాటు అత్యంత ప్రాధాన్యత అంశంగా గుర్తించి ఓటర్ల జాబితాపై ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే ఎన్నికల కమిషన్ సవరించిన ఓటర్ల ముసాయిదా ప్రకటించిన నేపథ్యంలో వీటిపై క్షేత్ర స్థాయిలో జనసెన టీడీపీ నేతలు స్వయంగా వెళ్లి పరిశీలించనున్నారు. ఇప్పటికే ప్రాథమికంగా వచ్చిన సమాచారం మేరకు వచ్చిన వివరాలను సేకరించిన ఇరు పార్టీలు వరుసగా ఎన్నికల కమిషన్ దృష్టికి అన్ని అంశాలను తీసుకుని వెళ్ళాయి. అయితే ఈ విషయంలో 100 రోజుల ఉమ్మడి కార్యాచరణ పేరుతో ప్రతి ఇంటికి జనసేన, టీడీపీ జెండాలతో వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించడంతో పాటు తమ పరిశీలనలో వచ్చిన అన్ని అంశాలను పార్టీ అధిష్టానం దృష్టికి నివేదికల ఇవ్వనున్నాయి.ఏపీలో ఓటర్ల జాబితా సవరణపై టీడీపీ, జనసేన సీరియస్‌గా దృష్టి సారించాయి. దేశమంతా ఓటు వెరిఫికేషన్ ప్రక్రియ జరిగితే ఏపీలో ఎందుకు చేపట్టలేదని టీడీపీ జనసేన ప్రశ్నిస్తున్నాయి. ఏపీలో 10 లక్షల ఓటర్లకు సంబంధించి ఫార్మ్ 6,7,8ని అప్లయ్ చేశాయని వీటిపై ఈసీ దృష్టి సారించడం లేదని రెండు పార్టీల నేతలు అంటున్నారు.అలాగే, గతంలో ఏపీలో ఒకే కుటుంబంకు చెందిన ఓట్లు ఒకే పోలింగ్ బూత్ పరిధిలోకి వచ్చేవని ఇప్పుడు అందుకు భిన్నంగా పోలింగ్ బూత్ లలో మార్పులు చేశారని టీడీపీ, జనసేన నేతలు ధ్వజమెత్తారు. ఏపీలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు, దాదాపు 150 వరకు పోలింగ్ స్టేషన్లు ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నా, వాటిపై చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు టీడీపీ, జనసేన నేతలు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల పరిధిలో ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేసి పరిశీలన చేపడుతున్నాయి.పోలింగ్ స్టేషన్లు, పోలింగ్ బూత్‌ల వరకు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. మరోవైపు కొన్ని చోట్ల పోలింగ్ బూత్ ల మార్పుపై సైతం హై కోర్టును ఆశ్రయించాయి. ఇప్పటికే ఉమ్మడి ప్రకాశం జిల్లా, విశాఖపట్నం జిల్లాకు చెందిన నేతలు హై కోర్టులో పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్న అవకతవకలపై పిటిషన్లు సైతం దాఖలు చేయగా, వీటిపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. ఇదిలా ఉంటే కొత్త ఓటర్ల చేరిక పేరుతో పాత ఓటర్లను తొలగిస్తున్నారని రెండు పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్న ఆదేశాలతో ప్రత్యేకంగా ప్రతి ఇంటికి వెళ్ళి పర్యటనలు చేస్తున్నారు.ఓట్ల తొలగింపు సవరించిన జాబితా, టీడీపీ, జనసేన చేస్తున్న ఆరోపణలపై తీవ్ర స్థాయిలో మండిపడుతోంది వైసీపీ. గత ప్రభుత్వ హయాంలో లక్షల కొద్ది కొత్త ఓట్ల చేరిక పేరుతో టీడీపీ నేతలే వైసీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించారని ఇటీవల టీడీపీ, జనసేన పార్టీలకు వ్యతిరేక ఫలితం వస్తుందని భావించిన రెండు పార్టీల నేతలు నియోజకవర్గాల్లో ఇదే రకమైన నిర్ణయాలు అమలు చేశారని వైసీపీ అంటోంది. డూప్లికేట్ ఓట్లు, డీ రిజిస్ట్రేషన్, ఓటర్ల రీ ఎన్‌రోల్‌మెంట్‌కు టీడీపీ, జనసేన ప్రయత్నిస్తుందని వైసీపీ ఆరోపిస్తోంది.ఏపి, తెలంగాణాలలో డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని ఒకే వ్యక్తికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో ఓటు ఉందన్న అంశాన్ని తామే సీఈఓకు పిర్యాదు చేశామని ఎన్నికలలో పోటీ చేయలేని టీడీపీ, జనసేన నేతలే తమపై విమర్శలు చేస్తున్నారని వైసీపీ అంటుంది. ఎన్నికల సిబ్బంది వైసీపీకి సహకారం అందించారని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఓట్లు తొలగించారని, ఓట్లు చేర్పించారని ఇలా ఆరోపణలు చేస్తున్నారనీ అస్సలు జాబితా సవరణకు కొత్త ఓట్ల చేరికలు తొలగింపు తమకు ఏమి సంబంధం అని వైసీపీ ప్రశ్నిస్తుంది.ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రత్యామ్నాయం లేక క్యాంపులు ఏర్పాటు చేసి ఓట్ల తొలగింపు అంశాన్ని రాజకీయ ఎజెండాగా మార్చుకుని టీడీపీ, జనసేన జెండాలతో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని వైసీపీ అంటోంది.ఏపీలో ఓటర్ల జాబితా వ్యవహారంలో టీడీపీ, జనసేన పార్టీలు తమ ఎన్నికల ఎజెండాగా మార్చుకుని ప్రజల్లోకి వెళుతున్నాయి చూడాలి మరీ. ఈ వ్యవహారానికి ఎప్పటికీ చెక్ పడుతుందో.. లేదా? ఎన్నికల వరకు ఇదే అంశాన్ని ప్రజల్లోకి వెళ్లేందుకు రాజకీయ ఎజెండాగా మార్చుకుంటాయా అనేదీ..!

# అమరావతే ఏపీ రాజధాని

విజయవాడ, డిసెంబర్ 5, ఏపీ రాజధానిపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని 'అమరావతే' అని మరోసారి స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు రాజ్యసభలోఎంపీ జావెద్ అలీఖాన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర పట్టణాభివృద్ధి సహాయ మంత్రి కౌశల్ కుమార్ రాత పూర్వకంగా సమాధానమిచ్చారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలకు మాస్టర్ ప్లాన్లు ఉన్నాయని, వీటిని కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదించినట్లు స్పష్టం చేశారు. అమరావతికి సైతం మాస్టర్ ప్లాన్ ఉందని, దీన్ని కూడా కేంద్రం ఆమోదించిందని పేర్కొన్నారు. త్రిపుర రాజధాని అగర్తలా, నాగాలాండ్ రాజధాని కోహిమాలకు మాత్రమే మాస్టర్ ప్లాన్లు లేవని తెలిపారు. దేశంలోని 39 శాతం రాష్ట్రాల రాజధానులకు మాస్టర్ ప్లాన్ లేదనేది నిజమా.? కాదా.? అని రాజ్యసభలో ఎంపీ జావెద్ అలీఖాన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు.మరోవైపు, ఏపీ ప్రభుత్వం విశాఖ నుంచే పాలన సాగించేందుకు సిద్ధమవుతోంది. డిసెంబర్ నుంచే విశాఖ కేంద్రంగా పాలన సాగిస్తామని సీఎం జగన్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మేరకు పలు ప్రభుత్వ విభాగాలు, అధికారుల కార్యాలయాలు కేటాయిస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. ఈ క్రమంలో రాజధాని తరలింపును అధికార యంత్రాంగం వేగవంతం చేసింది. దాదాపు 35 ప్రభుత్వ శాఖల కార్యాలయాల ఏర్పాటుకు భవనాలు కేటాయిస్తూ, ఏపీ సర్కారు నవంబర్ 23న జీవో ఇచ్చింది. మంత్రులు, ఉన్నతాధికారులు, కార్యదర్శులకు భవనాలు కేటాయిస్తూ, మొత్తం 2.27 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులో ఉందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ క్రమంలో కేంద్రం అమరావతే ఏపీ రాజధాని అంటూ నష్టమైన ప్రకటన ఇవ్వడం చర్చనీయాంశమైంది.



# పాములపాడును కరువు మండలంగా ప్రకటించాలి

పాములపాడు,పాములపాడు మండలం కరువు మండలముగా ప్రకటించాలని రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి టి వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలయ్య కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి సోమన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 400 మండలాలు కరువు మండలంగా ప్రకటించాలని అవకాశ మున్న కేవలం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం వంద మండలాల్లో కరువు మండల ంగా ప్రకటించి చేతులు దులుపుకున్నది ఈరోజు పాములపాడు మండలాన్ని కరువు మండలాగా ప్రకటించాలని స్పందించక పోవడం వల్ల రైతులు కౌలు రైతులు వ్యవసాయ కూలీలు త్రీవంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఉంది

# సంక్రాంతికి రైళ్లు ఫుల్...




కాకినాడ, డిసెంబర్ 5, సంక్రాంతి.. తెలుగు లోగిళ్లలో పెద్ద పండుగ. ఉపాధి కోసం సొంతూరు వదిలి పట్టణాల్లో బతుకుతున్న ఎంతో మంది పండుగకు తమ ఊరికి వెళ్లి కుటుంబంతో సరదాగా గడపాలని అనుకుంటారు. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి పెద్ద సంఖ్యలో తరలి వెళ్తారు. అయితే, సుదూర ప్రాంతాలకు ఇప్పటికే అన్ని రైళ్లల్లోనూ రిజర్వేషన్లు నిండిపోయాయి. ఏ రైలు చూసిన వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్ట్ కనిపిస్తోంది. ముఖ్యంగా, విజయవాడ, గుంటూరు, విశాఖ, రాజమండ్రి ప్రాంతాలకు రైళ్లల్లో రిజర్వేషన్లు పూర్తయ్యాయి. గోదావరి ఫలక్ నుమా దురంతో, విశాఖ వందే భారత్ , గరీబ్ రథ్ రైళ్లల్లో సైతం రిజర్వేషన్లు ఖాళీ లేకపోవడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చాంతాడంత వెయిటింగ్ లిస్ట్ ఉన్నా, ఇంకా నెల రోజుల టైం ఉండడంతో రిజర్వేషన్ దొరుకుతుందన్న ఆశతో టికెట్స్ చేసుకుంటున్నారు. ప్రధాన రైల్వే స్టేషన్లలో టికెట్ రిజర్వేషన్ కోసం వెళ్తే ఏ రైలు చూసినా వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్ట్ ఉంటుందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. కొన్ని రైళ్లకు రిగ్రెట్ అని కూడా వస్తోంది. ఉత్తరాంధ్ర వైపు వెళ్లే రైళ్లకు 2 నెలల ముందే రిజర్వేషన్లు పూర్తైనట్లు తెలుస్తోంది. ప్రయాణికుల కోసం కొన్ని ప్రత్యేక రైళ్లను ద.మ రైల్వే నడుపుతున్నా అవి కూడా చాలడం లేదు. పండుగ రద్దీ దృష్ట్యా మరిన్ని రైళ్లు నడపాలని, అదనపు బోగీలు సైతం ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు. ఏపీ నుంచి వచ్చి హైదరాబాద్ లో పని చేస్తున్న ఉద్యోగులు, పోటీ పరీక్షలకు ఇక్కడ సిద్ధమయ్యే విద్యార్థులు అధిక సంఖ్యలో సొంతూళ్లకు వెళ్లేందుకు ముందుగానే రిజర్వేషన్ చేసుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది.2024 జనవరి 14, 15, 16 తేదీల్లో సంక్రాంతి పండుగ దృష్ట్యా, జనవరి 11, 12, 13 తేదీల్లో నడిచే రైళ్లు ఇప్పటికే బుకింగ్ తో నిండిపోయాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి విశాఖ వైపు వెళ్లే రైళ్లు విశాఖ, గోదావరి, జన్మభూమి, ఫలక్ నుమా, వందే భారత్, ఈస్ట్ కోస్ట్, జన్మభూమి, గరీభ్ రథ్ తో పాటు చెన్నై, ముంబయి, బెంగుళూరు నుంచి ఒడిశా వైపునకు వెళ్లే రైళ్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనంగా ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రధాన రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, కొన్ని ప్రత్యేక రైళ్లల్లో కనీస సౌకర్యాలు కూడా ఉండడం లేదని వాపోతున్నారు. ఈసారి ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొంటున్నారు.మరోవైపు, కాజీపేట - వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య మూడో లైన్ పనుల కారణంగా కాజీపేట - విజయవాడ మార్గంలో నడిచే పలు రైళ్లను అధికారులు రద్దు చేశారు. గుంటూరు - సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఈ నెల 10 నుంచి 18 వరకూ, సికింద్రాబాద్ - విజయవాడ శాతవాహన ఎక్స్ ప్రెస్ ఈ నెల 7వ తేదీతో సహా 10 నుంచి 18 వరకూ, సికింద్రాబాద్ - భద్రాచలం రోడ్డు కాకతీయ ఎక్స్ ప్రెస్ ఈ నెల 6వ తేదీతో పాటు 10 నుంచి 18 వరకూ రద్దు చేసినట్లు చెప్పారు. అలాగే, ఆదిలాబాద్ - తిరుపతి కృష్ణా ఎక్స్ ప్రెస్ ఈ నెల 5 నుంచి 19 వరకూ రద్దు చేసినట్లు పేర్కొన్నారు.కాజీపేట - డోర్నకల్, డోర్నకల్ - విజయవాడ ప్యాసింజర్ పుష్ ఫుల్ రైళ్లను ఈ నెల 10 నుంచి 18 వరకు, కాజీపేట - తిరుపతి, లింగంపల్లి నుంచి కాకినాడ వెళ్లే గౌతమి రైళ్లను కూడా ఈ నెల 10 నుంచి 18 వరకు రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11 నుంచి 19 వరకు కాజీపేట వరకు మాత్రమే నడుస్తుందని తెలిపారు. భద్రాచలం రోడ్ నుంచి బల్లార్షా వెళ్లే సింగరేణి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6 నుంచి 8 వరకు, 10 నుంచి 19 వరకు హసన్పర్తి రోడ్ వరకు మాత్రమే నడుస్తుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు.

## 05.12.2023 నుండి 07.12.2023 మూడు రోజులు శ్రీశైలంలో ధార్మిక కార్యక్రమాలు..



విభారె న్యూస్ డిసెంబర్ 5 శ్రీశైలం.. కార్తికమాసోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులపాటు అనగా 05.12.2023 నుంచి 07.12.2023 వరకు ప్రతీరోజు రాత్రి 7.00 గంటలకు దక్షిణ మాడవీధిలోని కళావేదికపై పంచసహస్రవధాని, ప్రముఖ ప్రవాచకులు డా. మేడసాని మోహన్‌వారిచే శివానందలహరి - భక్తితత్త్వం అనే అంశంపై ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కావున సిబ్బంది అందరు కూడా కుటుంబ సమేతంగా ప్రవచనానికి విచ్చేయవలసినదిగా కోరుచున్నాము..

## శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 22వ రోజు అన్న ప్రసాద వితరణ.



విభారె న్యూస్ డిసెంబర్ 05 ఎమ్మిగనూరు. స్వామియే శరణమయ్యప్ప అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప. ఎమ్మిగనూరు శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాములకు (అన్నప్రసాద వితరణ) కార్యక్రమంలో భాగంగా 22వరోజు 05-1-2023 మంగళవారం దాతలుఎమ్మిగనూరు వాస్తవ్యులు..శ్రీ సుంకులమ్మ అవ్వ స్వీట్ స్టాల్,వినోద్ కుమార్ శ్రీమతి ఉమామహేశ్వరి ఎంబీబీఎస్ ఎంఎస్,తక్కశిల శారదమ్మ కుమారులు సేవ, ఏ. ఈ. నరసింహయ్య శెట్టి శ్రీమతి లక్ష్మీ శిరీష,జే..సుధాకర్ గౌడ్ శ్రీమతి గీత, ఎ.బసిరెడ్డి శ్రీమతి సంధ్య ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేసినారు.వారిని వారి కుటుంబాలకు శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి కృపా కటాక్షములు ఉండాలని ,ఎల్లవేళలా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆలయ కమిటీ వారు స్వామి వారిని ప్రార్థించారు.ఆలయంలో అన్నదానం పెట్టదలచుకున్న దాతలు కమిటీ వారిని సంప్రదించి తగు తేదీలను నమోదు చేయించుకోగలరు.అదేవిధంగా అన్నదాన కార్యక్రమం విజయవంతం చేయాలని,స్వామివారి కృపా కటాక్షములు పొందగలరని కోరుతున్నాము..ఇట్లు - ఆలయకమిటీసెల్:9951801818.

## ఎమ్మిగనూరు రూరల్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శరత్ కుమార్ రెడ్డి..



విభారె న్యూస్ డిసెంబర్ 05 ఎమ్మిగనూరు.. ఎమ్మిగనూరు రూరల్ నూతన ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి బాధ్యత చేపట్టారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ ఎర్రకోట గ్రామంలో ఎమ్మెల్యే స్వగృహం నందు నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చుడాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని తెలిపారు.

## జీఈఆర్ సర్వే పై తనిఖీలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 05- జీఈఆర్ సర్వే పై మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేసిన మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి . నంద్యాల జిల్లా బడి బయట 100 శాతం పిల్లలు లేని జిల్లాగా ప్రకటించబడినందున ప్రతి సచివాలయ పరిధిలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం ను తనిఖీ చేయుటకు మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి విద్యానగర్ నలీంనగర్ రైతు నగరం సచివాలయాల పరిధి లో క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించారు .



# 9న జర్నలిస్టుల సామూహిక జన భోజనం.

**- జర్నలిస్టుల్లో ఐక్యత, స్నేహభావం పెంపొందించడమే లక్ష్యం.**
**- ప్రతి జర్నలిస్టూ కుటుంబ సభ్యులతో హాజరు కావాలి: సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్ సత్తార్, విజయ్ పిలుపు.**

విభారె న్యూస్ కర్నూలు డిసెంబర్ 05.ఈ నెల 9వ తేదీన జర్నలిస్టుల సామూహిక జన భోజనం నిర్వహిస్తున్నట్లు సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్ సత్తార్, టి. విజయ్ తెలిపారు.నిత్యం పని ఒత్తిడితో విధి నిర్వహిస్తున్న జర్నలిస్టులకు మానసికోల్లాసం తో పాటు, స్నేహభావం, ఐక్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందనీ వారు పేర్కొన్నారు.ఈ మేరకు మంగవారం వారిరువురూ ఒక ప్రకటన విడుదల చేశారు.ఆంధ్రప్రదేశ్ లోనే మొట్టమొదటిసారిగా కుల మతాల కతీతంగా, జర్నలిస్టు సంఘాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం జర్నలిస్టుల్లో స్నేహం,సోదర భావం నింపి ,ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. డిసెంబర్ 9వ తేదీన శనివారం కర్నూలు నగర శివారు దూపాడు లోని కెవి. సుబ్బారెడ్డి విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ జర్నలిస్టుల సామూహిక జన భోజన కార్యక్రమానికి జర్నలిస్టు సోదరులందరూ కుటుంబ సభ్యులతో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ ఎదుట నుండి జర్నలిస్టుసోదరులువారి కుటుంబసభ్యులకోసం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు .జర్నలిస్టుల సామూహిక జన భోజన కార్యక్రమంలో జర్నలిస్టు సోదరుల కుటుంబాలు ఉల్లాసంగా గడిపేందుకు అనేక సాంస్కృతి కార్యక్రమాలతో పాటు, వివిధ రంగాలకు చెందినపలువురు ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు హాజరై ప్రసంగి స్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్ సత్తార్, సెల్ :944071 7979, టి విజయ్: 630411 3500 లను సంప్రదించవచ్చని వారు కోరారు.




# ఎమ్మిగనూరు నుండి శబరిమలై కు ఆర్టీసి బస్సు..

**-కీ.మీ కు 57 నుండి 62 రూపాయిలు..**
**-భక్తులు సద్వినియోగం చేసుకోవాలి.**
**-ఆర్టీసి డిపో మేనేజర్ బీ అమరనాథ్.**



విభారె న్యూస్ ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 05.. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఆర్టీసి డిపో నుంచి అయ్యప్ప స్వామి శబరిమలై వెళ్ళే భక్తులకు అద్దె ప్రాతిపదికపై బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఎమ్మిగనూరు ఆర్టీసి డిపో మేనేజర్ బీ అమర్నాథ్ విలేకరుల సమావేశంలో తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సు కు కీ.మీ కు 57 రూ, అల్ట్రా డిలాక్ష్ బస్సు కీ.మీ కు 61 రూపాయలు, ఎక్స్ప్రెస్ బస్సు కిమీ 62 రూపాయలు ఉంటుంది.ఈ బస్సులలో35,39,49సీట్లుఉంటాయి. కర్ణాటక, కేరళ,కర్ణాటక లలో ఏలాంటి అర్టిఓ పన్నులు ఉండవు. గతంలో 480 కీమీ దూరం ఉండే దానిని 420 కీమీ మాత్రమే లెక్కిస్తాం.బస్సు ను రిజర్వు చేసే గురు స్వామి , ఏటిబీ ఏజెంటు కు 2 వేలు రూపాయలు నగదు బహుమతి ఇస్తాం. 1 వంట మనిషి ,2 కన్నె స్వాము లకు సీటు లేని ప్రయాణం ఉచితంగా ఉంటుంది. ప్రయాణ సమయం పూర్తి అయినప్పటి నుండిఅదనంగా12గంటలుఉచితంగా ఇస్తాం. ఈ అవకాశాన్ని అయ్యప్ప స్వామి భక్తులు తో పాటు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే గత 6 నెలలు నుండి ప్రతి పౌర్ణమి కు మన డిపో నుండి అరుణాచలం కు బస్సు సర్వీసునడుస్తుంది.డిసెంబర్ 25 న యదావిధిగా అరుణాచలం కు సూపర్ లగ్జరీ బస్సు వెళుతున్నట్లు అమరనాథ్ తెలిపారు.

# అంగన్వాడీ సెంటర్లు 8 వతేదిన నిరవధిక సమ్మె

## సీఐటీయూ నాయకులు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 06- నంద్యాల పట్టణం లో మంగళవారం సిఐటియు నాయకులు ఓ ప్రకటన విడుదల చేశారు వారు మాట్లాడుతూ అంగన్వాడీ అక్కా చెల్లమ్మలకు తెలంగాణా కంటే అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రిగారి హామి నీటి మీదవ్రాతలుగా మిగిలిందన్నారు . అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు . కనీస వేతనంరూ.26 వేలు ఇవ్వాలని . 2022 లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చెయ్యాలని ఇచ్చిన తీర్పు నేటికి మనరాష్ట్రంలో అమలు చెయ్యటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చలేదు. హెల్పర్ల ప్రమోషన్లకు ఎటువంటినిబంధన రూపొందించలేదు. సెంటర్ల నిర్వహణకు అంగన్వాడీలే పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారు.అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా అనేక రకాలుగా చేసిన ఆందోళనలపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధంప్రయోగించి పోలీసులతో అవమానిస్తుంది.




ఈ నేపథ్యంలో వారి సమస్యల పరిష్కారం కోసం 2023 డిశంబర్ 8 వ తేదీనుండి రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం అంగన్వాడీ సెంటర్లనుమూసివేసినిరవధికసమ్మెచేయాలనిరాష్ట్ర కమిటీలు నిర్ణయించాయి. ఈ సమ్మెకు కార్మిక సంఘాలు, లబ్దిదారులు, ప్రజాసంఘాలు, రాజకీయపార్టీలు, అభ్యుదయప్రజాస్వామ్యవాదుల మద్దతుతో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అందరూపాల్గొనిజయప్రదంచేయాలనికోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి ఏసురత్నం, ఏ నాగరాజు, జిల్లా కార్యదర్శి వి బాల వెంకట్ లు పాల్గొన్నారు.

# డా.బి.అర్.అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమ ఆహ్వానం..



విభారె న్యూస్ డిసెంబర్ 05 కర్నూలు (జిల్లా ప్రతినిధి).జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కళా వెంకట్రావ్ భవనం బుధవారం ఉదయం 10 గంటలకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ 67 వ వర్ధంతి కార్యక్రమముజరుగును.ఈ కార్య క్రమమునకుజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె బాబురావుఅధ్యక్షత వహించెదరు. ముందుగా పార్టీ కార్యాలయం నందు గల బి.అర్. అంబేడ్కర్ చిత్ర పటమునకు పూల మాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం స్థానిక పాత బస్టాండు కు?డలి నందలి డాక్టర్ బి. అర్.అంబేడ్కర్ కాంస్య విగ్రహమునకు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరుగును.ఈ కార్యక్రమమునకు కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంస్థలయిన సిటి కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కిసాన్ సెల్, డాక్టర్స్ సెల్, ఐ ఎన్ టి యు సి,సేవా దల్,ఎన్ ఎస్ యు ఐ,బి.సి.ఎస్.సి.ఎస్.టి. సెల్ , మైనార్టీ సెల్ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

# పట్టణంలో 48 వార్డులలో కులగణన

## రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్.



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 05- నంద్యాల పురపాలక సంఘము పరిధిలోగల 48 వార్డులలో యందు కులగణన చేపట్టాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయని కమిషనర్ రవి చంద్రా రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వార్డు అడ్మిన్ సెక్రెటరీలు, వార్డు వెల్ఫేర్ సెక్రెటరీల ఆధ్వర్యంలో వార్డు నోడల్ అధికారుల అధ్యక్షతన తో వార్డు కౌన్సిలర్స్ లకు సచివాలయము నుండి ఆహ్వానం లేఖ పంపాలని సచివాలయ సిబ్బందికి సూచించారు , కులగణన సమావేశమును 06-12-2023 మరియు07-12-2023 తేదీన నిర్వహించి టైమ్ స్టాంప్అప్ఫోటోలు మరియు నివేదికను మున్సిపల్ కార్యాలయమునకు పంపవలసినదిగా కమిషనర్ ఆదేశించారు . సదరు విషయములో సంబంధిత వార్డు నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు .ఈ విషయం పై నిర్లక్ష్యం వహించిన యెడల సిసిఏ రూల్స్ మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోనబడును అని అన్నారు

# జి ఇ ఆర్ పై వర్క్ షాప్...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 5 డోన్ పట్టణం నందలి పాత మునిసిపల్ కార్యాలయం నందు కేవిఎస్ కాలనీ, పాతపేట, కొండపేటల లోని 3,4,5 సచివాలయాల లోని పిల్లలందరినీ బడిలో ఉంచాలని డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన వర్క్ షాప్ నందు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న 3,4,5, సచివాలయంలోని వాలంటీర్లతో మాట్లాడుతూ మీ పరిధిలో ఉన్న అందరు పిల్లలను బడిలో చేర్చాలని ఇంకా ఎవరైనా చేరకపోయి ఉన్నా, డ్రాపౌటులో ఉన్నా, లాంగ్ ఆబ్సెంట్లతో ఉన్నా వారినందరినీ బడిలో చేర్పించి 100% నమోదు చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 6,7తేదీలలో ప్రతి ఇంటినీ సందర్శించాలన్నారు. డిసెంబర్ 11వతేదీ నుండి కేంద్ర బృందం తనిఖీ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఆర్పీ వెంకటేశ్వరమ్మ తో పాటు వెల్ఫేర్ అసిస్టెంట్లు షాజిదాభాను, నాగేంద్ర, సౌమ్య మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## మైనార్టీ కరపత్రాలను విడుదల చేసి త్వరలో జరగబోవు మైనార్టీల సమావేశం



గోనెగండ్ల డిసెంబర్ 5 విభారె న్యూస్ ప్రతినిధి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గౌ శ్రీ డా బి వి జయనాగేశ్వర రెడ్డి గారి ఆదేశాల మేరకు గోనెగండ్ల మండల కమిటీ సభ్యులు,గ్రామ కమిటీ సభ్యులతో కలసి టిడిపి మైనారిటీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఎమ్మిగనూరులో 09-12-2023 నిర్వహించబోవు ఎమ్మిగనూరు నియోజకవర్గ స్థాయి మైనారిటీ నాయకులు, కార్యకర్తల సమావేశానికి సంభందించిన విధివిధానాలను చర్చించి మైనారిటీ మీటింగ్ కరపత్రాలను విడుదల చేసి త్వరలో జరుగబోవు మైనారిటీల సమావేశానికి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మైనారిటీలందరు పెద్ద ఎత్తున హాజరయ్యే విధంగా చూడాలని సమావేశం నిర్వహించరు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....బి

## ప్రజల బాగోగులు కోసమే సంక్షేమ పథకాలు : మార్తల ఆనూష కౌన్సిలర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 05- ప్రజల బాగోగులు కోసమే సంక్షేమ పథకాలు అని 15 వార్డు కౌన్సిలర్ ఆనూష పేర్కొన్నారు . మంగళవారం 15 వార్డు యందు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్సజగన్) కార్యక్రమంకు ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. వార్డు కౌన్సిలర్ అనూష హజరయ్యారు.ముందుగా సచివాలయ కన్వీనర్లుగృహ సారథులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి వార్డు సచివాలయంకు చేరుకొని డిబిటి - నాన్ డిబిటి ద్వారా అందిస్తున్న నవరత్నాల పథకాల అమలు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న పాలనా వ్యత్యాసంను వివరిస్తూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్ని వివరించారు . . ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు. కౌన్సిలర్లు . వైసీపీ నాయకులు, సచివాలయకన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190